క్లుప్తంగా

గ్రావెల్ అక్రమంగా తరలిస్తే చర్యలు


తహసీల్దార్ సంజీవరావు

టంగుటూరు: గ్రావెల్, మట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సంజీవరావు శనివారం హెచ్చరించారు. మర్లపాడు సర్వే నంబరు 388లోని 388 ఎకరాలు, కందులూరు సర్వే నంబరు 420లో 110 ఎకరాలు, కొణిజేడు సర్వే నంబరు 769లో 390 ఎకరాలుప్రభుత్వ కొండ పోరంబోకు భూముల కింద ఉన్నాయన్నారు. వీటిలో గ్రావెల్, మట్టి తవ్వకాలు జరిపేందుకు భూగర్భ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

కొండపి (సింగరాయకొండ): సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వ్యాధుల బారిన పడకుండా ఉండాలని ఎంపీడీఓ రమణమూర్తి అన్నారు. కొండపి ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ కొండసింగు స్వప్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీటీసీలు పలు సమస్యలపై అధికారులను పరిష్కరించాలని కోరారు. కాగా గత సమావేశంలో సూచించిన సమస్యలను పరిష్కరించడం పట్ల అభినందించారు. పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాంబశివయ్య


సాంబశివయ్య

పొన్నలూరు: పొన్నలూరు నూతన ఎస్సైగా సాంబశివయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన డి. రాజారావు వీటీసీకి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో సాంబశివయ్యను నియమించారు. పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పీసీపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

పీసీపల్లి: పీసీపల్లి మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని ఎంపీపీ అత్యాల జపన్య కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. చౌటగోగులపల్లి వీఆర్‌ఓ మాల్యాద్రి అందుబాటులో ఉండకుండా సమస్యలను పట్టించుకోవడం లేదని చౌటగోగులపల్లి, పెదఅలవలపాడు గ్రామాల సభ్యులు ఆరోపించారు. గేదెల ఇన్సురెన్స్ ఇప్పించాలని కోఆప్షన్ సభ్యులు కరీం సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీని కోరారు. సింగిల్ విండో ప్రెసిడెంట్ పోలు జయరామిరెడ్డి, ఎంపీటీసీలు చెరుకూరి సతీష్, భూమిరెడ్డి కొండారెడ్డి, మూలె నారాయణ రెడ్డి, సర్పంచ్ లు నజీర్ బాషా, తాళ్లూరు మరియమ్మ, కుమారి, పరిమి వెంకట్రావ్, ఏపీఓ సుబ్బారావు, వ్యవసాయాధికారి వెంకటస్వామి, విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


దాదిరెడ్డిపల్లెలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

పామూరు: మండలంలోని దాదిరెడ్డిపల్లె, చిలంకూరు గ్రామాల్లో జీజీఎంపీ నిధులు రూ..20 లక్షలతో వేయనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం సర్పంచ్‌లు బద్దిపూడి శారమ్మ, మలినేని శ్రీనివాసులు, సింగ్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, బద్దిపూడి మార్కు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎం గోవర్దన రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

66 మంది విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని శీలంవారిపల్లె బీసీ బాలికల వసతిగృహంలో శనివారం జరిగిన కార్యక్రమంలో హాస్టల్‌లోని 66 మంది విద్యార్థినులకు ప్రభుత్వం సమకూర్చిన దుప్పట్లను బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ దగ్గుపాటి లక్ష్మీదేవి, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బజాజ్‌బుజ్జి పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ టి.బాబూరావు, ఉపాధ్యాయులు అహ్మద్, శ్రీను, పాల్గొన్నారు.

నేడు ప్రపంచ కప్ క్రికెట్ ప్రత్యక్ష ప్రసారం

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం జరగనున్న భారత్ .. ఆస్ట్రేలియా ప్రపంచ కప్ క్రికెట్ పోటీల ప్రత్యక్ష ప్రసారం బిగ్ స్క్రీన్‌లో చూడటానికి ఏర్పాట్లు చేశామని పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబుతో కలిసి ప్రసారం చూడవచ్చన్నారు.

ఆదర్శ సొసైటీగా తీర్చిదిద్దుతా

- పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి
- బ్యాంకు, పీఏసీఎస్ భవనాలకు రూ.50 లక్షలు మంజూరు


మాట్లాడుతున్న పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, పక్కన డీసీఓ రాజశేఖర్

పామూరు: పామూరు పీఏసీఎస్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేసి జిల్లాలో ఇతర పీఏస్‌లకు ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద శనివారం 70వ అఖిలభారత సహకార వారోత్సవాల కార్యక్రమం డీసీఓ రాజశేఖర్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటీ జెండాను చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, డీసీఓ రాజశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం పామూరు పీఏసీఎస్ చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత అధ్యక్షతన జరిగిన సభలో డీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పామూరు పీఏసీఎస్‌కు మంజూరైన ఆయిల్ ఫిల్లింగ్‌స్టేషన్, గోడౌన్, సీఎస్‌సీ సెంటర్, జనరిక్‌షాపులకు నిధులు మంజూరుచేసి అవి క్షేత్రస్థాయిలో కార్యరూపందాల్చి ప్రజలకు సేవలు అందేలా చూస్తానన్నారు. పీఏసీఎస్ కార్యాలయం, పీడీసీసీ బ్యాంక్ భవనాలకు స్థలం పరిశీలిస్తున్నట్లు స్థలం మంజూరైన వెంటనే రూ.50 లక్షలతో బ్యాంకు, కార్యాలయ భవనాన్ని నిర్మిస్తామన్నారు. నాడు నిర్వీర్యమైన పీఏసీఎస్‌లకు పునరుజ్జీవం కోసం దివంగత సీఎం వైఎస్సార్ గతంలో రు.3006 కోట్లు కేటాయించారని, ఆతరువాత టీడీపీ ప్రభుత్వంలో మరలా అభివృద్ధి కుంటుపడిందన్నారు. నేడు మరలా సీయం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి డీసీసీబికి మూలధనంకింద రు.30 కోట్లు మంజూరుచేసి మరలా పునరుజ్జీవం పోశారన్నారు. పీఏసీఎస్‌ల ద్వారా వ్యవసాయ రుణాలతో పాటు ఎడ్యుకేషన్‌లోన్, వాహన రుణాలు, ఇంటి రుణాలు అందజేస్తామని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీసీఓ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం పామూరు పీఏసీఎస్ రు.6 కోట్ల టర్నోవర్ కలిగిఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా చేసేందుకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంఘాల పాత్ర కీలకమని భావించి సొసైటీల బలోపేతానికి ప్రాధాన్యం ఇచ్చాయన్నారు. దేశంలో 97 వేల పీఏసీఎస్‌లు ఉండగా 63 వేల పీఏసీఎస్‌లలో రు.2500 కోట్లతో అభివృద్ధి, కంప్యూటరీకరణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా విభజన అనంతరం 616 ఆర్బీకేల పరిధిలో 97 పీఏసీఎస్‌లు రైతులకు సేవలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలోని 3 పీఏసీఎస్‌లకు పెట్రోల్‌బంక్‌లు, 7 పీఏఎస్‌లకు జనరిక్ మందుల దుకాణాలు మజూరయ్యాయన్నాయని మొత్తం 57 రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం ఎం శైలజ, ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మోహన్‌రెడ్డి, ఎస్‌బీఎల్‌సీవో యం.కరుణాకర్, పీడీసీసీ బీయం శ్రీకాంత్‌రెడ్డి, సూది శ్రీనివాసులు, యస్.శేషిరెడ్డి, థామస్, పీఏసీఎస్ డైరెక్టర్లు చెనికల శ్రీను, షేక్.సలీం, ఉదయ్, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం


డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బాలినేని

సింగరాయకొండ: అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి 60వ జన్మదిన వేడుకల్లో బాలినేని పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగా ఉందన్నారు. డాక్టర్ శివరామిరెడ్డి ఆస్పత్రి ఆవరణలో పార్టీ కార్యాలయాన్ని మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ప్రారంభించారు. ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ, ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్ ఎంపీపీ షేక్ షకీల, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాపూరి ప్రభావతి, శీలం రాము, చుక్కా కిరణ్‌కుమార్, యన్నాబత్తిన చిన్నా, చిమట శ్రీను, రావినూతల వెంకయ్య, పామర్తి మాధవరావు, చొప్పర వెంకన్న పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకయ్య

సమావేశాలకు అధికారులు రాకుంటే ఎలా..?


మాట్లాడుతున్న జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: మండల సమావేశాలకు అధికారులు రాకుంటే ఎలా అని జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రీసర్వే చేసేటప్పుడు ప్రజలకు తెలియకుండా భూములు ఎలా రీసర్వే చేస్తారని ప్రశ్నించారు. వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది సర్పంచ్‌లకు తెలియకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఏపీఎం సమాధానమిస్తూ కార్యక్రమాల సమయంలో సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు తెలియజేస్తున్నామని తెలిపాడు. గుడిపాటిపల్లికి సమయపాలన ప్రకారం ఆర్టీసీ బస్సులు నడపాలని సింగిల్‌విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, రాళ్లపల్లి సర్పంచ్ గోన సుదర్శన్ కోరగా ఆర్టీసీ డీయం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చూపుతామన్నారు. అధికారులు సమావేశాలకు రాకపోవడం ఏంటని, సభ్యులు అడిగే సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేసి సమావేశానికి గైర్హాజరైన అధికారులకు సంజాయిషీ నోటీసులు పంపించాలని ఎంపీడీఓకు సూచించారు. ఎంపీడీఓ తాతపూడి సుకుమార్, వైస్ ఎంపీపీలు ఎర్రబోయిన భారతి, తాతపూడి మేరీపుష్ప, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు పాపబత్తిన నాగేశ్వరరావు తదితర ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పడమటి బజారులో జగనన్న పాలవెల్లువ కేంద్రం


జగనన్నపాలవెల్లువ కేంద్రానికి పాలు పోస్తున్న డ్వాక్రా మహిళలు

మర్రిపూడి: మండల కేంద్రమైన మర్రిపూడి పడమటి బజారులోని రామాలయం సమీపంలో శనివారం జగనన్న పాలవెల్లువ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు మాట్లాడుతూ మర్రిపూడి తూర్పుబజారులో గతంలో ఏర్పాటు చేసిన జగనన్న పాలవెల్లువ కేంద్రాన్ని మర్రిపూడి పడమటి బజారుకి మార్చామని తెలిపారు. పలువురు డ్వాక్రా మహిళలు కేంద్రానికి పాలు టెక్నికల్ అసిస్టెంట్ కోటిరెడ్డి, ఇనుకొల్లు సుభాషిణి, సుశీలలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎస్సై మాధవరావు

కనిగిరి రూరల్: వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్సై మాధవరావు అన్నారు. నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక చెక్ పోస్టు వద్ద ద్విచక్ర వాహనదారులకు రోడ్డు నిబంధనలు, పోలీస్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాధవరావు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ నడపవద్దని, అధిక స్పీడులో వాహనాలు నడపవద్దని పలు సూచనలు చేశారు. ప్రధాన రోడ్లల్లో, మలుపుల వద్ద పోలీస్ సూచనలు పాటించాలన్నారు. ప్రమాదాలు జరిగితే వాటిల్లే నష్టం గురించి వివరించారు. మీరు నష్టపోవడమే కాకుండా, మీ కుటుంబాన్ని కూడా అన్ని విధాలా ఇబ్బందులకు గురిచేసిన వారవుతారని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

సింగరాయకొండ: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేసుకుని తక్కువ ఖర్చుతో అధిక నాణ్యమైన దిగుబడులను సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయాధికారి వెంకటరమణ అన్నారు. బింగినపల్లిలో శనివారం ఘనజీవామృతం తయారీ విధానాన్ని వివరించారు. మహిళా రైతులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పనిచేద్దాం


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: ప్రణాళికాబద్ధంగా పనిచేద్దాం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్దామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో శనివారం మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు కలిసి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో లబ్ధి చేకూరిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ క్యాలెండర్, ఈ మూడు నెలల్లో ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, సచివాలయ, మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయిలో నిమగ్నమై సమన్వయంగా పనిచేయాలన్నారు. ప్రతి వార్డులోని ప్రజలకు వారికి జరిగిన లబ్ధిని ఇంటింటికి తిరిగి పూర్తి స్థాయిలో వివరించి వారిని చైతన్య వంతులుగా చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ దశలవారీగా పట్టణంలోని అన్ని వార్డుల సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా నీటి సమస్య, పారిశుధ్య, వీధి లైట్ల సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తామని తెలిపారు. వార్డు ఎమ్యునిటీలు, శానటరీ సెక్రటరీలతో తక్షణ సమావేశం ఏర్పాటు చేస్తామని, ప్రతి రోజు జాబ్ చార్ట్‌పై ప్రజా ప్రతినిధులకు నివేదిక ఇవ్వాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించామన్నారు. వార్డుల వారీగా ప్రధాన సమస్యల జాబితాలను ఇవ్వాలన్నారు. కౌన్సిలర్లు పలు సమస్యలను చైర్మన్, కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తమ్మినేని సుజాత, సయ్యద్ రిజ్వాన ఖాలక్, ఎస్‌కే జాస్మిన్, పసుపులేటి దీప, వేల్పుల వెంకటేశ్వర్లు, దాసరి మురళీ, దేవకి రాజీవ్, ఎస్‌కే ఖాజా, పులి శ్రీను, దేవకి రాజీవ్, చొప్పరపు శివ, నక్కా రామకృష్ణా, పాతిరెడ్డి రాజ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 5,10 వార్డుల్లో శనివారం ఆయన పర్యటించారు. వార్డుల్లోని ప్రజలు వివిధ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి మురళీ కృష్ణా పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న చైర్మన్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 13వ వార్డులోని మదీనా మసీద్ వీధికి చెందిన ఎస్‌కే మహబూబ్ బాషాకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.60 వేలను శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గఫార్, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ చేతుల మీదుగా అందచేశారు. మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తమ్మినేని సుజాతరెడ్డి, ఎస్‌కే జాస్మిన్, పసుపులేటి దీప, వేల్పుల వెంకటేశ్వర్లు, దాసరి మురళీ, ఎస్‌కే ఖాజా, దేవకి రాజీవ్, దాసరి మురళీ, పులి శ్రీను, నక్కా రామకృష్ణా, చొప్పరపు తిరుపతయ్య, పాతిరెడ్డి రాజారెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, పి.అరుణోధర్, గృహ సారథులు పాల్గొన్నారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి

హనుమంతునిపాడు: వ్యవసాయ సహకార పరపతి సంఘాలను బలోపేతం చేయాలని జిల్లా డీఎల్‌సీఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని ముప్పాళ్ళపాడు సొసైటీ బ్యాంక్‌లో అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార కార్పొరేట్ బ్యాంక్ రైతుల బ్యాంక్ అన్నారు. రైతులంతా వినియోగించుకొని సొసైటీని అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణ విధానాలతో సహకార సంఘాలు కూడా అందుకు అనుగుణంగా చట్టాలను మార్పు చేశాయన్నారు. కంప్యూటరీకరణ, సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో పెట్రోల్‌బంకు, జనరిక్ మెడిసిన్ షాపులు సర్వీస్ సెంటర్లు, గొడౌన్లను ఏర్పాటు చేస్తామన్నారు. సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎస్‌డీఎల్ సీఓ ఎం . కరుణాకర్, సీనియర్ ఇన్స్పెక్టర్ దమ్ము థామస్, డివిజన్ సంఘ సీఈఓలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విద్యార్థుల ఆటలపోటీలు


కందుకూరులో వ్యాసరచన పోటీలు

కనిగిరి రూరల్: గ్రంథాలయ వారోత్సావాల్లో భాగంగా శనివారం వివిధ పాఠశాలల్లో ఆటల, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్న పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం నాగ పద్మజా రాణి ఆధ్వర్యంలో పరుగు పందెం, కుర్చిలాట పోటీలు ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం కలువ విజయ లక్ష్మి పర్యవేక్షణలో వ్యాసరచన, వకృత్వ పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. పీడీ సుమన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీల్లోని విజేతలకు ఈనెల 20న జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేస్తామని గ్రంథపాలకుడు ఎస్‌కే అహ్మద్ షరీఫ్ తెలిపారు.


టంగుటూరు: టంగుటూరు శాఖ గ్రాంథాలయంలో నిర్వాహకుడు గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, గ్రంథాలయాల వలన ఉపయోగాలు వివరించారు.

జరుగుమల్లి: బాలకలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాల ఆవరణలో బాలికలకు వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు, డార్జ్ బాల్, వాలీ బాల్ పోటీలు జరిగాయి. విజేతలకు సోమవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తామని గ్రంథపాలకురాలు అక్కీ నరసమ్మ తెలిపారు. పీఈటీ యస్.టి.ప్రసాద్, ఉపాధ్యాయులు సుధాకర్, కొండల రాయుడు, భాస్కర్ పాల్గొన్నారు.

కొండపి (సింగరాయకొండ): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అప్పుడే మానసికంగా ఎదగటానికి వారికి అవకాశం కలుగుతుందని ఎంఈఓ-2 పి. రామారావు అన్నారు. కొండపి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న 56వ శాఖ వారోత్సవాల్లో పలు పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రంథపాలకులు బి. కోటేశ్వరరావు, హెచ్ఎం ఆంజనేయులు, జేవీ సుబ్బారావు, శాంతి, కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు పి.నాగరజిని మాట్లాడుతూ గ్రంథాలయలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి దండోరా దాసు, శ్రీవిద్య స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి రూ.లక్ష విరాళం


ఆలయ చైర్మన్‌కు విరాళం నగదు అందజేస్తున్న దాత రవికుమార్‌రెడ్డి

పామూరు: స్థానిక అయ్యప్ప ఆలయంలో స్వామి మూలవిగ్రహమూర్తికి బంగారు తొడుగుకోసం వైఎస్సార్‌సీపీ నాయకులు, రెడ్డి సంక్షేమ సంఘ నాయకుడు కోటపాటి రవికుమార్‌రెడ్డి రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఆలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుత్తి వెంకటరాజా, ఆలయ ప్రధాన అర్చకులు చిమట పట్టాభిలకు దాత కోటపాటి రవికుమార్‌రెడ్డి విరాళం నగదు రు.1,01,116 లను అందజేశారు. వైఎస్సార్‌సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, కావేటి సుబ్బయ్య, చల్లా సుబ్బారావు, ఓగూరి నరసింహారావు, రాచూరి సురేష్, మద్దెల హరీష్, రోశయ్య, మాలధారులు పాల్గొన్నారు.

ఆడిట్ పారదర్శకంగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రామచంద్రరావు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై పారదర్శకంగా ఆడిట్ నిర్వహించాలని ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు డీఆర్‌పీ, ఎస్ఆర్‌పీలకు సూచించారు. స్థానిక ఐకేపీ కార్యాలయం సమావేశ హాలులో శనివారం ఉపాధి హామీ పథకం 15వ విడతపై కోఆర్డినేషన్ సమావేశం ఏపీఓ వాక్యవతి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ డీఆర్‌పీలు గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించాలన్నారు. సమావేశంలో పీఆర్‌పీ ఈఈ రామక్రిష్ణ, పీసీపల్లి ఏపీఓ సుబ్బారావు, ఉపాది సిబ్బంది పాల్గొన్నారు.